విశాలాంధ్ర

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు

శనివారం 25 ఆగస్టు 2018 12 పేజీలు


# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రోగ నిర్ధారణ సులభతరం

## నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపేషనల్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కమలేష్ సర్కార్

విశాలాంధ్ర-కాకినాడ: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వలన రోగ నిర్ధారణ, రోగ నివారణ చాలా సులభమైందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపేషనల్ హెల్త్ (ఎన్ఐఓహెచ్) డైరెక్టర్ డాక్టర్ కమలేష్ సర్కార్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేలో ఎన్విరాన్‌మెంటల్ ఆక్యుపేషనల్ హెల్త్, సేఫ్టీ అండ్ టెక్నాలజీస్ అంశంపై రెండు రోజుల సదస్సు శుక్రవారం జేఎన్‌టీయూకే ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టరేట్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సంయుక్తంగా జేఎన్‌టీయూకే అలూమ్ని ఆడిటోరియంలో ప్రారంభించారు. ముఖ్య అతిథి డాక్టర్ కమలేష్ సర్కార్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం రోగికి వచ్చిన జబ్బును కనుగొనడం, పరిష్కరించడం కొంచెం కష్టమయ్యేదన్నారు. ఆధునిక వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేకూరడం వలన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అత్యవసరమైందని పేర్కొన్నారు. బయో మెడికల్ ఇంజినీరింగ్, బయోటెక్నాలజీ వలన వైద్య వృత్తి సులభదాయకమైందని తెలిపారు. గౌరవ అతిథి జేఎన్‌టీ యూకే రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం మాట్లాడుతూ పరిశ్రమలలో కార్మికుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జేఎన్‌టీయూకేలో ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ కోర్సులను నిర్వహిస్తున్నామని చెప్పారు. అనుభవంతో కూడిన పరిశోధనల వలన మానవాళికి ఎంతో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రత్యేక అతిథి, జిల్లా ఎస్పీ



విశాల్ గున్నీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఇటువంటి వర్క్‌షాప్‌లకు హాజరై ఆరోగ్యం, భద్రతపై పూర్తి అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ కేఎస్‌పీఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం.మురళీధర్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) సైంటిస్ట్ డాక్టర్ బి.రవిచంద్రన్, ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ సభ్యురాలు ఎస్.సురేఖ, ఫార్మసీ కోర్సుల ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఎస్‌వీయుఎం ప్రసాద్, జేఎన్‌టీయూకే స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పిఎస్.ప్రసాద్, ఇండో అమెరికన్ సొసైటీ ఫర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ మెంబర్ సెక్రటరీ ఎంకే ప్రసాద్, జేఎన్‌టీయూకే ప్రోగ్రాం డైరెక్టర్లు, అధ్యాపకులు, పోలీసు అధికారులు, వివిధ కంపెనీలకు చెందిన అధికారులు, సిబ్బంది, వైద్యులు, వైద్య, ఫార్మసీ, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ విద్యార్థులు పాల్గొన్నారు.


Estd. 1938

ఆంధ్రప్రభ

Journalism first!

శనివారం 25, ఆగస్టు 2018


# టెక్నాలజీ అన్నిరంగాలకు వెన్ను ముఖలాంటిది

**కాకినాడకల్చరల్ ప్రభన్యూస్** : పెరుగుతున్న పరిశ్రమల తోపాటు పెరగుతున్న కాలుష్యంకు నివారణోపాయాలకు టెక్నాలజీ ఎంతో అవసరమ నిప్రముఖ సాంకేతిక నిపుణులు తెలిపారు. స్థానిక జెయన్ టియు అల్యూమినియం ఆడిటోరియం లో రెండురోజులు జాతీయ వర్క్ షాపు లోశుక్రవారం జిల్లాఎస్ పి విశాల్ గున్ని పాల్గొని ప్రారంబించారు. మోటూరి కృష్ణప్రసాద్ అధ్యక్షతన జరిగింది. సైకాలజికల్ స్ట్రెస్ ప్రతి రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులసమస్యకు తగిన టెక్నాలజీ అలవరుచుకోవాలన్నా రు. ఈసమావేశంలో సైంటిస్టు డా. రవిచంద్ర ,డాకమలేశ్వర్ ,రెక్టారు పూర్ణనందం పాల్గొన్నారు.